# అన్వేషణ

> 'జంతు ప్రవృత్తి కలిగిన మనుషులు జీవితాంతం ఆహారం వెతుక్కునే దినచర్యలో మునిగిపోతుంటారు. మానవ ప్రవృత్తి కలిగిన మనుషులే జీవితాంతం ఏదో ఒకటి వెతుకుతూనే ఉంటారు.'

రాఘవ ఉపన్యాసకునిగా మంచిపేరు సంపాదించుకున్నాడు. తాను చెప్పదలచుకున్న విషయాన్ని ఒక కృతిలా ప్రేక్షకుల హృదయాలను తాకినట్లు చెప్పగలడు. ఇంకో విషయమేమంటే- సాహిత్యం, సంగీతం, సామాజిక వ్యవస్థ వేదసారం గురించి కూడా మాట్లాడి మన్ననలను పొందినవాడు. ఇతను విశ్వవిద్యాలయంలో భౌతిక శాస్త్రం బోధించే లెక్చరర్.

విజయవాడ నుంచి ఒక సభలో మాట్లాడమని ఆహ్వానం వచ్చింది. ఆ నిర్వాహకులు అతను మాట్లాడవలసిన విషయం కూడా చెప్పారు. అది 'అన్వేషణ'. ఎవరిని వెతకడం? ఎందుకు వెతకడం? ఎలా వెతకడం? ఈ విషయంలో ఇన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పగలిగినప్పుడే తన ఉపన్యాసం రాణిస్తుంది. తన జీవితంలో ఇంతవరకు వెతకడం ఒక్క విషయంలోనే చేశాడు. అయిదేళ్ళ నుంచి వెతుకుతున్నా తనకు నచ్చిన సహచరిణి తారసపడ లేదు. ఈ అనుభవాలను కాస్త హాస్యాన్ని జోడించి చెప్పగలడు. పెద్దలు, మేధావులుండే ఆ సభలో నవ్వులపాలు కాకూడదు. ఈ ఆలోచనతో లైబ్రరీ పుస్తకాలు రెండు రోజులు తిరగవేశాడు. తనకు నచ్చిన విషయాలను నోటు బుక్కులో రాసుకున్నాడు. కానీ, తనకు తృప్తి లేదు. ఇన్నాళ్ళూ ఇలా పుస్తకాలు తిరగవేసి తెలుసుకున్న విషయాలను ఒక క్రమంలో పెట్టి ఉపన్యసించాడు. తాను సృష్టించుకున్న సొంత ఊహలుగానీ, తాను పొందిన అనుభవాల ఆధారంగా గానీ ఏమీ మాటాడలేదు. ఇతరుల మేధను, వారి అనుభవాలను వాడుకున్నాడు. తన అనుభవాల ఆధారంగా మాటాడితే ఉపన్యాసానికి నిండుదనం వస్తుంది. మాటాడే విషయం తన సృష్టే అన్న గర్వం కూడా వస్తుంది.

అందుకే అన్వేషణ చెయ్యడం అవసరమని తోచింది. వాళ్ళు ఇస్తామన్నా మొదటి తరగతి రైలు పెట్టెలో కూర్చుంటే వెతికే అవకాశం దొరకదు. అందుకే రెండవ తరగతి టికెట్ తీసుకుని కూర్చున్నాడు. రెండు స్టేషన్లు దాటేసరికి పెట్టెలో రద్దీ హెచ్చయింది. రద్దీ హెచ్చయినకొద్దీ రకరకాల గొంతుధ్వనులు వినిపిస్తున్నాయి. మనుషుల ప్రవర్తనలో భిన్నత్వం గోచరిస్తోంది. ఈ పెట్టెలోని మానవ సమూహంలో తాను అన్వేషించవలసినదేది అన్న ఆలోచనలో పడ్డాడు. అన్నీ మానవాకారాలే. అందరూ వారి మెదడు ఆజ్ఞలను శిరసావహించిన వారే. ఈ మనుషుల అవయవ నిర్మాణంలో ఏకత్వం ఉంది. కానీ, ప్రవర్తనలో భిన్నత్వం ఉంది. తాను అన్వేషించవలసినదేదో తనకిప్పుడు అవగాహనైంది. వివిధ అర్థాలనిచ్చే ఒక అబ్‌స్ట్రాక్ట్ పెయింటింగ్‌లో గీతల్లా ఉన్న మనుషుల్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. అప్పటికిగానీ తన మనసు తాను మాట్లాడవలసిన వస్తువు పై లగ్న కాలేదు. తాను ఇక ఒక సృష్టించే రచయితలా, సృష్టించి మాటాడే ఉపన్యాసకునిగా మారాలని నిశ్చయించుకున్నాడు.

తాను కూర్చున్న సీటు కిటికీ పక్కనే ఉంది. ఆ తెరచిన కిటికీ నుంచి కదలని ప్రకృతిని కదిలేటట్లుంటే చూస్తున్నాడు. ఆ పచ్చదనం కంటిని ఆకర్షిస్తూ ఉంటే ఆలోచనలు తలలో తిరగడం లేదు. చప్పున ఒకసారి తిరిగి చూసేసరికి యెదరగా అటువేపు ఉన్న సీటులో ఆకుపచ్చని ప్రకృతిని కప్పుకున్నట్లు పచ్చని చీరతో ఒక అమ్మాయి కూర్చొని ఉంది. ఆమె ముఖం పక్కకు తిప్పి ఉండడం వల్ల ఒకసారి ఆమె వేపు దీక్షగా చూశాడు. ఇటు ఒకసారి ముఖం తిప్పగానే పచ్చని ఆకులతో నిటారుగా నిల్చొన్న సూర్యకాంతం మొక్కపై నున్న విడివడ్డ పువ్వులా ఉంది ఆ ముఖం. తాను సూర్యకిరణాలు ప్రసరించినట్లు ఆమె వేపు చూడగానే ఆ పొద్దుతిరుగుడు పువ్వు తనవేపే తిరుగుతూ రెప్ప వెయ్యకుండా చూస్తోంది. ఇన్నాళ్ళూ తాను వెతగ్గా కనపడని ఒక అపూర్వమైన శరీర పొందికగల యువతిని తలవని తలంపుగా ఇక్కడ చూస్తున్నాడు. ఒక నాటకంలో నాయకుడై పోయినట్లు, ఇన్నాళ్ళూ ఏ అందాన్నీ చూసి పొంగని నరాలు ఈ క్షణంలో ఒక్కసారి పొంగిపోయినట్లనిపించింది. ఆమె వేపు తనివితీరా చూస్తున్నాడు. మర్యాదను పాటించి, ఒకసారి చూపు పక్కకు తిప్పగానే ఒక వ్యక్తి వీళ్ళిద్దరి మౌన సంకేతాలను గమనిస్తున్నట్లు ఇద్దరివేపు చూస్తున్నాడు.

ఆ చూస్తున్న వ్యక్తి ఇంచుమించు తన వయసువాడే. కాషాయ వస్త్రాలు ఆ తెల్లని శరీరానికి పసుపు రంగును పులిమాయి. నల్లని గడ్డం, మీసాలు. ముఖం తేజోవంతంగా వెలిగిపోతోంది. అతను చదువుకున్నవాడే అయ్యుండాలి. ఎందుకిలా కాషాయ వస్త్రాల్లోనికి దిగాడు? అతను దేనిని వెతుక్కుంటున్నాడు? బహుశా విద్యార్థిగా ఉండే ప్రేమాయణంలో పడివుంటాడు. ఆ వయసులో ఏ పని చెయ్యాలో అది చెయ్యకపోతే జీవితంలో ఏదో వెతుక్కునే అవసరం వస్తుందేమో? చదువుపై ధ్యానం ఉంచి, ఉద్యోగం చేసి గృహస్థుగా బతకవలసినవాడు, ప్రజలకు ఏదో వేదాంత బోధ చెయ్యడానికి కాషాయ వస్త్రాలకు దిగాడు. ఒకనాటి దుఃఖాన్ని మరచిపోవడానికి సుఖాన్ని వెతుకుతూ ఇలా తిరుగుతున్నాడేమో?

ఇలా ఈ యువ సాధు గురించి రాఘవ అనుకున్నా దృష్టి మాత్రం ఆ అమ్మాయి దృష్టి నుంచి వేరు చేయలేకపోతున్నాడు. ఒకోసారి కిటికీ నుంచి చూస్తే అక్కడా పచ్చగా ఉన్న ప్రకృతి ఒకరీతిలో కదలుతున్న జవరాలిగా కనిపించింది. మళ్ళీ మనసు ఇటువేపే లాగడం వల్ల ఆమె వేపు చూశాడు. సాధు, ఇది తప్పు సుమా అన్నట్లు తనవేపు నిదానించి చూడగానే రాఘవకు వీడు వేగంగా దిగిపోతే బాగుణ్ణు అనిపించింది. పక్క స్టేషనులో బండి ఆగింది. కొందరు ప్రజలు ప్లాట్‌ఫారం మీద ఇటూ అటూ ఎవరి కోసమో వచ్చి వెతుకుతున్నట్లు కదలుతున్నారు. ఇతనెవడో ఫస్టు క్లాసులో ప్రయాణం చెయ్యవలసినవాడు తనలానే సెకెండ్ క్లాసులో ఏదో అన్వేషణకు ప్రయాణం చేస్తున్నాడేమోననిపించింది. ఆ సాధు దిగగానే ఎందరో భక్తులు గుమిగూడారు. అతని మెడను పూలహారాలతో నింపేశారు. అతని పాదాలపై పడి మొక్కుతున్నారు.


ఒక పల్లకిలో మోసుకుపోయినట్లు ప్రజలు అతన్ని ప్లాట్‌ఫారం దాటించారు. ఈ మర్యాదకు ఇతనికున్న అర్హతలేమిటి? ఇతను ప్రజాశ్రేయస్సుకు అందిచ్చినదేమిటి? జీవితం గడపడానికి గృహస్థు ప్రయాసపడితే ఇతను ఏ ప్రయాస పడకుండా ప్రజలకు రుషులు రాసిన రుక్కులకు అర్థాలు చెప్పి బతుకుతున్నాడు. ఇన్నాళ్ళూ తాను చేసిన పనినే ఇతనూ చేస్తున్నాడు. జీవితానుభవంతో తనదైనదేదో చెబుదామని కామోసు తనలానే ఈ రెండవ తరగతి పెట్టెలో ప్రయాణం చేశాడు. ఇతను తెలుసుకున్నదేమైనా ఉన్నదా?

ఆ సాధు తనవేపు నిదానించి ఎందుకు చూశాడో రైలు కదిలాకగానీ అర్థం కాలేదు. ఆ చూపులోనే అతని మాటలున్నాయి. కొన్ని సభ్యతలను పాటించి బతికేవాళ్ళనే సత్పురుషులు అంటారు. 'చదువుకున్నవాడివి సత్పురుషుడిగా బతక్కుండా ఇదేమిటి ఈ పశుప్రవృత్తికి దిగజారావు' అన్న సందేశం ఆ చూపుల్లో ఉన్నట్లు ఇప్పుడు ఆ అమ్మాయి వేపు చూడగానే అనిపించింది. ఆ అమ్మాయి కూర్చున్న బెంచీలోనే ఆమె తల్లి, భర్త ఉన్నారు. ఆ చివర తల్లి ఒడిలో ఇంతవరకూ ఉన్న ఈ పచ్చని గృహిణి బిడ్డ కూడా ఉంది. ఆ బిడ్డ లేచి ఏడవగానే తల్లి ఒడిలోనికి వచ్చి పాలు తాగుతోంది. ఒకరి భార్యగా, భర్త దగ్గరలో ఉండగా ఆమె ఎందుకు ఇలా తనవేపు చూసింది. ఇంకా చూస్తోంది? ఆమె జీవితంలో ఇంక దేనికోసం వెతుకుతోంది? ఆ మగడు ఆమెను దొడ్లో ఒక ఆవులా తీసుకుని ఉండాలి. ఆమె అపురూపమైన అందానికి ఆరాధించే మగడు దొరకలేదేమో? అలా ఆరాధించే తనలాంటి వాని చూపులతో ఆమెలో ఒక విధమైన ఉత్తేజం కలిగి సూర్యకాంతం పువ్వులా ఒక్కసారి విడివడి తానో సూర్యుడనుకుని చూస్తూనే ఉంది. పక్క స్టేషనులో ఆమె దిగిపోతూ తనవేపు నిదానంగా చూసింది. ఆమె చిరునగవును కలకాలం తలంచుకున్నట్లు వదిలిపోయింది. పచ్చని మొక్కకు పూసిన అపూర్వమైన పువ్వును తాను తెంపలేదు. చూసి ఆనందించాననుకున్నాడు. ఆమె చిరునగవుతో ఆ పువ్వు రెండు రెక్కలు తన మీదనే రాల్చిపోయిందనిపించింది.

వాళ్ళు కదలిన జాగాలో ఇద్దరు వచ్చి కూర్చున్నారు. అతనిది బొంగురు గొంతుక. అతను మాటాడుతుంటే రైలు శబ్దం తగ్గిపోయినట్లనిపించింది. వినడానికి కటువుగా ఉంటే అదే పనిగా మాటాడుతున్నాడు. మాటాడుతూ వేరుశెనక్కాయలు తింటూ తొక్కలు కింద పడేస్తున్నాడు. అతని భార్య అతనిలాగే భారీమనిషి. ఆవిడ మాటాడకుండా శెనక్కాయలే కాదు, వాటితో చేసిన బెల్లం ఉండలు కూడా నమిలేస్తోంది. అడుక్కున్నవాళ్ళను ఆవిడ సైగలతో పొమ్మంటే, అతను కేకలేసి పొమ్మంటున్నాడు. ఆ చెత్తనంతా తుడిచే కుర్రాడికైనా పది పైసలివ్వలేదు. రాఘవ వాళ్ళ దగ్గరగా జరిగి,

"మీరెక్కడికి వెళ్తారు?"

"మేం ఎక్కడకూ వెళ్ళం. డబ్బు ఖర్చు."



చిత్రాలు: నర్సిం

"మరి ఇప్పుడు వెళ్తున్నారు కదా!"

"మేం ఏడాదికి ఒకసారి తిరుపతి ఎల్తాం. మా మొక్కు చెల్లిస్తాం. ఏడుకొండలు నడచి ఎక్కుతాం. అప్పుడే కదా మేం అసలైన భక్తులమని స్వామి వారికి తెలుస్తుంది."

"మొక్కు అన్నారు. ఏం మొక్కు చెల్లిస్తారు?"

"మాది వ్యాపారం. ఎంత లాభం వచ్చినా దేవుడు హుండీకి పదోవంతు వెళిపోతాది. మరెవరికీ ఒక్క పది పైసాలు ధర్మం చెయ్యను."

వీళ్ళా దేనికో వెతుక్కుంటున్నారు. అతనికి దగ్గరగా జరిగి విశేషాలు తెలుసుకుందామంటే చెమట కంపు కొడ్తోంది. తువ్వాలు తీసి ఆ వర్తకుడు ఒకసారి ముఖం తడుచుకుని, "ముక్కు మూసుకోకు. మనిషికి చెమట ముఖ్యం. చెమట కంపుకొడ్తేనే మనిషి దగ్గర లక్ష్మీదేవి ఉంటాది" అంటూ ఒకసారి పెళ్ళాం మెడలో ఉన్న ఆభరణాల వేపు చూశాడు. ఆమె ఇంట్లో చేసి తెచ్చుకున్న జంతికలు తింటూనే ఉంది. ఒక్కసారి పిడుగు మీద పడినట్లు కేక వేశాడు.

"ఆ మెడలో గొలుసేదే!"

ఆమె జంతికలు అక్కడ పారేసి గబగబా మెడ తడుముకుంటూ, "అన్నీ ఉన్నయ్. ఆ గొలుసే కనపడలేదు."

"ఇంట్లో మరచిపోయావా?"

"లేదండీ! వచ్చేముందు అద్దంలో చూసుకున్నానండీ. అన్నీ ఉన్నయ్."

ఆ కేకలకు అందరూ గుమిగూడారు.

"ఎక్కడ పారేశారో?"

"ఎక్కడో పారేయలేదు."

"అంత జనంలో తోసుకుని వచ్చారు కదా. ఏ దొంగ లాగేశాడో? నయం. గొలుసొక్కటే పోయింది."

"ఆ దొంగ ఎవడో ఈ పెట్టెలోనే ఉంటాడు. అందరి సామాన్లు వెతకాలి" అని ఆ వర్తకుడు అరుస్తుంటే-

"ఇతగాడికి మతిపోయింది. కాకపోతే ఆ దొంగ ఇంకా ఇక్కడ కూర్చుంటాడా?"

"మతి నాకు కాదయ్యా నీకు పోయింది. ఆ వెంకటేశ్వరస్వామి అతని భక్తుని మోసం చేసి కాజేసిన వాడి కాళ్ళూ చేతులూ విరగ్గొడ్తాడు."

"మా ఉసురు తగిలినవాడు చస్తాడు" అని ఆవిడ చివరకు రెండు చేతులూ ఆడించి శాపం పెట్టినట్లు అరిచింది.

కొంతసేపటికి అంతా సద్దుమణిగిపోయింది. వర్తకుని మాటలూ కట్టేశాయి. ఆమె తిండీ ఆగిపోయింది. చీకటిపడింది. మళ్ళీ తన జాగాలోనికి రాఘవ వెళ్ళిపోయాడు. కిటికీ నుంచి బయటకు చూడ్డానికి చీకటి రాత్రులు. అక్కడక్కడా మేఘాలుండడం వలన చుక్కల వెలుగూ అంతగా లేదు. ఇంతవరకూ తనకు తారసపడ్డ వ్యక్తులు, వాళ్ళ నడవడికను గుర్తుకు తెచ్చుకుంటున్నాడు. వాళ్ళ నడవడికను తన నడవడికతో సరిపోల్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. కళ్ళు మూసుకుని తాను తన అంతఃకరణలోని కళ్ళు విప్పి ఆలోచించుకుంటున్నాడు. ఆ మూసిన కళ్ళకు ఒక వెలిగే గోళాకారం కనిపించింది. ఆ చుట్టూ అక్కడక్కడా మెరిసే వస్తువుల్లో మానవాకారాలు కనిపించాయి. కళ్ళు తెరచి ఇదంతా తన ఊహ అనుకున్నాడు. ఇందులో

తన అనుభవాల ఆధారంగా మాటాడితే ఉపన్యాసానికి నిండుదనం వస్తుంది. మాటాడే విషయం తన సృష్టే అన్న గర్వం కూడా వస్తుంది. అందుకే అన్వేషణ చెయ్యడం అవసరమని తోచింది.



రాఘవ అలా అతనివేపు చూస్తూనే ఉన్నాడు. రాఘవ అన్వేషణ పూర్తయింది. మనిషిలో దేవుణ్ణి చూశాడు. రేపు తన అనుభవాలతో కూడిన అన్వేషణ గురించి ఉపన్యసించగలనన్న ధైర్యం వచ్చేసింది.

జంతుప్రవృత్తి కలిగిన మనుషులు జీవితాంతం ఆహారం వెతుక్కునే దినచర్యలో మునిగిపోతుంటారు. మానవ ప్రవృత్తి కలిగే మనుషులే జీవితాంతం ఏదో ఒకదాన్ని వెతుకుతూనే ఉంటారు. ఎందుకు? సుఖం, ఇంకా సుఖం, మరీ సుఖం, సుఖాంతమైన సుఖం. ఈ సుఖాంతం ఇచ్చేదేమిటి? అదేదో ప్రయత్నిస్తే వస్తుందా, లేక ఒక జీవధారలా అదే ఉద్భవిస్తుందా? ఇంకా రాఘవ అన్వేషణ పూర్తికాలేదు. అర్ధరాత్రయినా ఇటూ అటూ ఉపన్యాసం గురించి ఆలోచిస్తున్నాడు. నిద్రపోలేదు. చప్పున కోలాహలం. కళ్ళు తెరవగానే మంటలు. రైలు ఆగిపోయివుంది. హడావిడిగా మనుషులు వాళ్ళ సామాను వదిలేసి పరుగెత్తి బయటికి ఉరికి పోతుంటే తానూ తన బేగ్ పట్టుకోకుండా రైలుపెట్టె నుంచి గెంతేశాడు. రైలుపెట్టె మంటల్లో మండిపోతోంది. ఆ చీకటిలో మంటల వెలుగులో నలుగురు ముష్కరులు పరుగెత్తుకుంటూ పోవడం చూశాడు. వాళ్ళు ఆ అడవి ప్రదేశంలో ఆ చెట్ల నుంచి దూసుకుని పోయారు. ఆ మంటలు కాల్చిన వస్తువుల నల్లని బూడిద రాఘవ మీద కూడా పడింది. బట్టల మీద ఆ నల్లని మరకలు కనిపిస్తున్నాయి. కేకలు, పిల్లల గోల. పెట్రోలు పోసి తగులబెట్టారా దుండగులు. ప్రయాణికులుగా ఉండి ఇంత ఘోరానికి పాల్పడ్డారా కిరాతకులు. పదిమంది ప్రాణాలను సజీవ దహనం చేసిన రాక్షసులు. వీళ్ళు తిండికే ఈ పని చేసి ఉంటే అడవి మృగాలనుకునేవాళ్ళం. ఎందుకు చేశారో? వీళ్ళు దేనిని వెతుక్కుంటూ ఈ పని చేశారో అర్థం కావడం లేదు. ఈ పని చేసిన మనుషులకు లోహంతో చేసిన హృదయాలున్నాయ్. వాళ్ళకు హృదయ స్పందన ఉండదు. దయాదాక్షిణ్యాలుండే మనసు లేదు. ఇలాంటి మనుషులు దేనిని వెతుక్కుంటారు? తనకూ ఇంకేదీ అన్వేషించలేనంత నిస్పృహ కలిగింది. ఆ శవాలను చూడగానే కళ్ళల్లో నీరు తిరిగాయి. బిడ్డను పోగొట్టుకున్న తల్లులు, తల్లిని పోగొట్టుకున్న బిడ్డలు, భర్తను పోగొట్టుకున్న స్త్రీలు; భార్యను, పిల్లలను పోగొట్టుకున్న భర్తలు. జీవితాన్ని ఉన్నదున్నట్లు అనుభవించే ఈ అమాయకులను సగం సగం కాల్చి ప్రాణంతోనూ, మరి కొందరిని బూడిద చేసినవారు దేనిని అన్వేషిస్తూ ఈ పని చేశారు? ఇదే పని వాళ్ళ భార్యాబిడ్డలకు జరిగితే ఆ లోహపు గుండెలు కరిగి లబ్‌డబ్ శబ్దాన్ని చేసి రక్తాన్ని కార్చవా?

ఇదేదో మంచి మనుషులు సృష్టించిన చెడ్డ మనుషులు చేసిన పనిగా రాఘవకు తోచింది. మంచివాళ్ళ ఉదాసీనత వలనో, సొంత సుఖంపై మోజువలనో చెడుమనుషులు అవతరిస్తారేమో? చట్టాన్ని ఆదరించి బతికే మనుషులు ఎదుటివారి గురించి ఆలోచించకపోవడం వల్ల చట్టాన్ని తుంచే మనుషులు సృష్టించబడతారేమో? అన్వేషణ అంటే చీకటిలో నిల్చొని వెలుతురును వెతకడం. ఇంత వరకూ జరిగిన ప్రయాణంలో ఇంకా వెలుతురు కనపడలేదు. ఇక కనపడుతుందన్న ఆశ సన్నగిలింది.

ఇలా ఎన్నెన్నో ఆలోచనలు. కొన్ని గంటల తరువాత కాలిన పెట్టెను పక్కకు పెట్టి మిగతా రైలు ప్రయాణం చేసింది. రాఘవ ఒక పెట్టెలో కాలుపెట్టాడు. మనిషి ఒక ముష్టివానిలా తయారయ్యాడు. నిల్చోడానికి కూడా శక్తి లేదేమో ననిపించి ఎక్కడైనా కూర్చోవడానికి జాగా దొరుకుతుందేమో నని చూశాడు. తన పరిస్థితిని కనిపెడ్తున్న ఒక వ్యక్తి పిలిచి పక్కనే చోటిచ్చాడు. తనకీ ఏ సామాన్లు లేవు. బహుశా తనలానే ఆ పెట్టె నుంచి ఇతను బయట పడ్డాడా? రైలు కదిలినంతసేపూ అతను మాటాడలేదు. ఒక స్టేషనులో రైలు చాలాసేపు ఆగిపోయింది. అప్పుడు అతను అడిగాడు.

"ఎందాక వెళ్తారు?"

"విజయవాడ."

"నేనూ అక్కడే దిగుతాను" అన్నాడు. కాసేపు ఏమీ మాట్లాడలేదు. తరువాత అన్నాడు "నేను కలకత్తాలో ఒక నారమిల్లులో లేబరు పని చేస్తున్నాను. నా పెళ్ళాం పిల్లలు విజయవాడలో మా సొంత పాకలో ఉంటున్నారు. పిల్లల చదువు చూసుకోవాల కదా!"

అప్పటికీ రాఘవ మాటాడకపోగానే, "ఈ రోజుల్లో రైలు ప్రయాణం చిక్కుల్లో పెట్టేస్తోంది. ఏ సమయాన ఏం జరుగుతుందో చెప్పలేం. మనిషి బతుకులు ఆవాలు కన్నా సవక అయిపోయింది."

రాఘవ అతనివేపు చూస్తున్నాడు. చదువుకున్న మనిషిలా లేడు కానీ, ఆ ముఖంలో ఏదో ఒక విధమైన వెలుగు కనిపించింది. రైల్లో కష్టాలు చెప్తున్నప్పుడైనా అతని ముఖంలో ఏ విధమైన కలత కనపడలేదు.

"పండగ కదా బాబూ! జీతం అందుకుని పెళ్ళానికి చీర, పిల్లలకు బట్టలు కొని, మిగిలిన ఈ నెల జీతం అంతా ఆ చిన్న పెట్టెలో పెట్టి వస్తున్నాను. రాత్రి నిద్దరొచ్చింది. పెట్టె తల కింద పెట్టి పడుకున్నాను. మాయదారోడు ఎలాగొచ్చాడో! కాజేసి పోయాడు. నయం. రైలు టికెట్, కాసిని డబ్బులు జేబులో ఉండిపోనాయి" అన్నాడు.

రాఘవ అలా అతనివేపు చూస్తూనే ఉన్నాడు. అతను జేబు వెతుకుతున్నాడు. ఆ పాంటు జేబు వెతగ్గా ఒక పది రూపాయల కాగితం దొరికింది. అతని దగ్గర మిగిలిందే అది. "నిన్ను చూస్తావుంటే ఏటీ తినని మనిషిలా డీలాగా కనిపిస్తున్నావు. నా దగ్గర మిగిలింది ఈ పది రూపాయలే. రైలు చాలాసేపు ఇక్కడ ఆగుతాది. ఏదో తినిరాండి. మీ జాగా నేను చూస్తూ ఉంటాను" అని పది రూపాయల కాగితాన్ని అందించాడు.

రాఘవ అన్వేషణ పూర్తయింది. మనిషిలో దేవుణ్ణి చూశాడు. రేపు తన అనుభవాలతో కూడిన అన్వేషణ గురించి ఉపన్యసించగలనన్న ధైర్యం వచ్చేసింది. ■